24-02-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇప్పుడు ఇది మీ అంతిమ జన్మ, ఇక ఆట పూర్తవుతుంది, కావున పావనంగా అయి ఇంటికి వెళ్ళాలి, మళ్ళీ సత్యయుగము నుండి చరిత్ర పునరావృతమవుతుంది"

ప్రశ్న:- ఇళ్ళూ-వాకిళ్ళను సంభాళిస్తూ ఏ అద్భుతాన్ని పిల్లలైన మీరే చేయగలరు?

జవాబు:- ఇళ్ళూ-వాకిళ్ళను సంభాళిస్తూ, పాత ప్రపంచములో ఉంటూ అందరి నుండి మమకారాన్ని తొలగించివేయాలి. దేహ సహితంగా పాత వస్తువులేవైతే ఉన్నాయో వాటిని మర్చిపోవాలి, ఇది పిల్లలైన మీ అద్భుతము, దీనినే సతోప్రధాన సన్యాసము అని అంటారు, దీనిని తండ్రియే మీకు నేర్పిస్తారు. పిల్లలైన మీరు ఈ అంతిమ జన్మలో పవిత్రముగా ఉండే ప్రతిజ్ఞను చేస్తారు, తర్వాత 21 జన్మల వరకు ఈ పవిత్రత స్థిరంగా నిలిచి ఉంటుంది. ఇటువంటి అద్భుతాన్ని ఇంకెవ్వరూ చేయలేరు.

పాట:- నీవే తల్లివి, తండ్రివి... (తుమ్హీ హో మాతా పితా...)

ఓంశాంతి. పిల్లలకు ఓం శాంతి అర్థాన్ని చాలా సహజముగా అర్థం చేయించడం జరుగుతుంది. ప్రతి విషయమూ చాలా సహజమైనదే. సహజంగా రాజ్యాన్ని ప్రాప్తి చేసుకుంటారు. ఎక్కడి కోసము? సత్యయుగము కోసము. దానిని జీవన్ముక్తి అని అంటారు. అక్కడ రావణుని ఈ భూతాలు ఉండవు. ఎవరికైనా క్రోధం వస్తే మీలో ఈ భూతాలు ఉన్నాయి అని అంటారు. అచ్ఛా, పిల్లలకు అర్థం చేయించడం జరిగింది - ఓం అంటే అర్థము - నేను ఆత్మ, ఆ తర్వాత ఇది నా శరీరము. ప్రతి ఒక్కరి శరీరం రూపీ రథములో సారథి అయిన ఆత్మ కూర్చొని ఉంది. ఆత్మ యొక్క శక్తితో ఈ రథము నడుస్తుంది. ఆత్మ ఈ శరీరాన్ని పదే-పదే తీసుకుంటూ, వదులుతూ ఉండాల్సి ఉంటుంది. భారత్ ఇప్పుడు దుఃఖధామముగా ఉందని పిల్లలకు తెలుసు. అర్ధకల్పం క్రితం సుఖధామము ఉండేది. సర్వశక్తివంతమైన గవర్నమెంట్ ఉండేది ఎందుకంటే ఆల్మైటీ అథారిటీ (సర్వశక్తివంతుడు) భారత్ లో దేవతల రాజ్యాన్ని స్థాపన చేసారు. అక్కడ ఒకే ధర్మం ఉండేది. నేటికి 5000 సంవత్సరాల క్రితం తప్పకుండా లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉండేది. ఆ రాజ్యాన్ని స్థాపించేవారు తప్పకుండా తండ్రే అయి ఉంటారు. తండ్రి ద్వారా వారికి వారసత్వము లభించి ఉంటుంది. వారి ఆత్మ 84 జన్మల చక్రములో తిరుగుతుంది, భారతవాసులే ఈ వర్ణాలలోకి వస్తారు. ఇప్పుడు శూద్ర వర్ణములో ఉన్నారు. శూద్ర వర్ణము తర్వాత సర్వోత్తమ బ్రాహ్మణ వర్ణము వస్తుంది. బ్రాహ్మణ వర్ణము అనగా బ్రహ్మా ముఖవంశావళి. ప్రజాపిత బ్రహ్మాకు తప్పకుండా దత్తత తీసుకోబడిన పిల్లలే ఉంటారు. భారత్ పూజ్యనీయముగా ఉండేదని, ఇప్పుడు పూజారిగా ఉందని పిల్లలకు తెలుసు. తండ్రి అయితే ఎల్లప్పుడూ పూజ్యులే. వారు తప్పకుండా పతితులను పావనంగా తయారుచేయడానికి వస్తారు. సత్యయుగము పావన ప్రపంచము. సత్యయుగములో పతిత-పావని గంగ అన్న పేరే ఉండదు ఎందుకంటే ఆ ప్రపంచమే పావనమైనది. అక్కడ అందరూ పుణ్యాత్ములే ఉంటారు. పాపాత్ములు ఉండరు. కలియుగములో పుణ్యాత్ములు ఉండరు. అందరూ పాపాత్ములే. పుణ్య ఆత్మ అని పవిత్రంగా ఉన్నవారిని అంటారు. భారత్ లోనే ఎన్నో దాన-పుణ్యాలు చేస్తారు. ఈ సమయంలో తండ్రి వచ్చినప్పుడు వారిపై బలిహారమవుతారు. సన్యాసులైతే ఇళ్ళూ-వాకిళ్ళను వదిలి వెళ్తారు. ఇక్కడైతే ఇలా అంటారు - బాబా, ఈ సర్వస్వము మీదే, మీరు సత్యయుగములో మాకు అపారమైన ధనాన్ని ఇచ్చారు, మళ్ళీ మాయ గవ్వ సమానముగా చేసేసింది. ఇప్పుడు ఈ ఆత్మ కూడా పతితముగా అయిపోయారు. తనువు, మనస్సు, ధనము అన్నీ పతితముగా ఉన్నాయి. ఆత్మ మొట్టమొదట పవిత్రముగా ఉంటుంది, ఆ తర్వాత పాత్రను అభినయిస్తూ, అభినయిస్తూ పతితముగా అవుతుంది. బంగారము, వెండి... ఈ స్థితులలోకి మనుష్యులు తప్పకుండా రావాల్సి ఉంటుంది. మొత్తం చక్రమంతా చుట్టి వచ్చి చివరిలో తమోప్రధానంగా నకిలీ ఆభరణం వలె అవ్వాల్సి ఉంటుంది. ఆత్మలందరూ ఈశ్వరుని గురించి అసత్యము చెప్తూ ఉంటారు ఎందుకంటే వారికి ఈశ్వరుడు సర్వవ్యాపి అని నేర్పించడం జరిగింది. నీవే తల్లివి, తండ్రివి... అని పాడుతారు కూడా. లక్ష్మీ-నారాయణుల ఎదురుగా వెళ్ళి కూడా ఈ మహిమను చేస్తారు. కానీ వారికి తమకంటూ ఒక కొడుకు, ఒక కూతురు ఉంటారు. రాజు, రాణులకు ఎటువంటి సుఖము ఉంటుందో, అటువంటి సుఖమే పిల్లలకు కూడా ఉంటుంది. అందరికీ అపారమైన సుఖము ఉంటుంది. ఇప్పుడు వారు 84వ అంతిమ జన్మలో ఉన్నారు. అపారమైన దుఃఖము ఉంది.

బాబా అంటారు, ఇప్పుడు మీకు మళ్ళీ రాజయోగాన్ని నేర్పిస్తాను. ఈ రథములో సారథి అయిన ఆత్మ కూర్చొని

ఉందని పిల్లలకు అర్థం చేయించడం జరిగింది. ఈ సారథి మొదట 16 కళల సంపూర్ణముగా ఉండేవారు. ఇప్పుడు ఏ కళా లేదు. నిర్గుణుడినైన నాలో ఇప్పుడు ఏ గుణమూ లేదు, మీరే దయ చూపించండి... అని కూడా అంటారు. ఎవరిలోనూ గుణాలు లేవు. పూర్తిగా దుఃఖితులుగా, పతితులుగా ఉన్నారు కావుననే పావనంగా అయ్యేందుకు గంగ వద్దకు వెళ్తారు. సత్యయుగములో అలా వెళ్ళరు. నదులైతే అవే కదా. అయితే, ఈ సమయంలో ప్రతి వస్తువూ తమోప్రధానముగా ఉంది అని అనడం జరుగుతుంది. సత్యయుగములో నదులు కూడా చాలా శుభ్రంగా, స్వచ్ఛముగా ఉంటాయి. నదులలో చెత్త ఏమీ పడదు. ఇక్కడ ఎంత చెత్త పడుతూ ఉంటుందో చూడండి. సముద్రంలోకి మొత్తం చెత్త అంతా వెళ్తూ ఉంటుంది. సత్యయుగములో అలా జరగదు. అటువంటి నియమమే లేదు. అక్కడ అన్ని వస్తువులూ పవిత్రముగా ఉంటాయి. కావున తండ్రి అర్థం చేయిస్తారు, ఇప్పుడు ఇది అందరి అంతిమ జన్మ. ఇక ఆట పూర్తవుతుంది. ఈ ఆట పరిమితి 5000 సంవత్సరాలు. ఈ విధంగా నిరాకారుడైన శివబాబా అర్థం చేయిస్తారు. వారు నిరాకారుడు, అన్నింటికన్నా ఉన్నతమైన పరంధామంలో నివసిస్తారు. పరంధామం నుండే మనమందరమూ వచ్చాము. ఇప్పుడు కలియుగాంతములో డ్రామా పూర్తయి మళ్ళీ చరిత్ర పునరావృతమవుతుంది. మనుష్యులు గీతా శాస్త్రము మొదలైనవి ఏవైతే చదువుతూ వచ్చారో, అవి ద్వాపరములో తయారవుతాయి. ఈ జ్ఞానం కనుమరుగైపోతుంది. రాజయోగాన్ని ఎవరూ నేర్పించలేరు. వారి స్మృతిచిహ్నాలుగా పుస్తకాలను తయారుచేస్తారు. కానీ వారు స్వయం పునర్జన్మల్లోకి రావడం మొదలుపెడతారు. వారి స్మృతిచిహ్నాలైన పుస్తకాలు మాత్రం కొనసాగుతూ వచ్చాయి. ఇప్పుడు దేవీ-దేవతా ధర్మ స్థాపన సంగమములో జరుగుతోంది. బాబా వచ్చి ఈ రథములో విరాజమానమవుతారు. ఇది గుర్రపు రథము యొక్క విషయం కాదు. ఈ రథములో, సాధారణ వృద్ధ తనువులో ప్రవేశిస్తారు. వారు సారథి. బ్రహ్మా ద్వారా బ్రాహ్మణులను రచించారు అన్న గాయనము కూడా ఉంది. వీరు ముఖవంశావళీ బ్రాహ్మణులు. మేము బ్రహ్మాముఖవంశావళి అయిన బి.కె.లము అని పిల్లలందరూ అంటారు. ఈ బ్రహ్మా కూడా దత్తత తీసుకోబడ్డవారే. బాబా స్వయంగా అంటారు - నేను ఈ రథానికి సారథిగా అవుతాను, వీరికి జ్ఞానాన్ని ఇస్తాను, వీరి నుండే ప్రారంభిస్తాను. కలశాన్ని మాతలకు ఇస్తాను. వీరు కూడా మాతయే కదా. మొట్టమొదట వీరు తయారవుతారు, ఆ తర్వాత మీరు. వీరిలోనైతే వారు విరాజమానమైయున్నారు. కానీ ఎదురుగా ఎవరికి వినిపించాలి. కావున వీరిలో కూర్చొని ఆత్మలతో మాట్లాడుతారు. ఇంకే విద్వాంసులూ మొదలైనవారెవరూ ఈ విధముగా కూర్చొని ఆత్మలతో - నేను మీ తండ్రిని అని మాట్లాడరు. ఆత్మలైన మీరూ నిరాకారీ. నేను కూడా నిరాకారుడినే. నేను జ్ఞానసాగరుడను, స్వర్గ రచయితను. నేను నరకాన్ని రచించను. మాయ, రావణుడు నరకాన్ని తయారుచేస్తాడు. తండ్రి అంటారు, నేను రచయితను కావున తప్పకుండా స్వర్గాన్నే తయారుచేస్తాను. భారతవాసులైన మీరు స్వర్గవాసులుగా ఉండేవారు, ఇప్పుడు నరకవాసులుగా అయ్యారు. నరకవాసులుగా తయారుచేసింది రావణుడు ఎందుకంటే ఆత్మ రావణుని మతముపై నడుస్తుంది. ఈ సమయంలో ఆత్మలైన మీరు రాముడైన శివబాబా మతముపై, శ్రీ శ్రీ శ్రీమతముపై నడుస్తారు.

తండ్రి అర్థం చేయిస్తారు, ఇప్పుడు అందరి పాత్ర పూర్తయ్యింది, ఆత్మలన్నీ ఇక్కడికి వస్తాయి. ఎప్పుడైతే అందరూ వచ్చేస్తారో అప్పుడు ఇక తిరిగి వెళ్ళడం ప్రారంభమవుతుంది. అప్పుడిక వినాశనం ప్రారంభమవుతుంది. భారత్ లో ఇప్పుడు అనేక ధర్మాలు ఉన్నాయి. కేవలం ఒక్క ఆది సనాతన దేవీ-దేవతా ధర్మమే లేదు. ఎవరూ స్వయాన్ని దేవతలుగా చెప్పుకోరు. దేవతలను సర్వ గుణ సంపన్నులు... అని కూడా మహిమ చేస్తారు. మళ్ళీ స్వయాన్ని - మేము నీచులము, పాపులము అని అంటారు. ఎవరైతే సతోప్రధాన పూజ్యులుగా ఉండేవారో, వారు తమోప్రధాన పూజారులుగా అవుతారు. ద్వాపరము నుండి రావణరాజ్యం ప్రారంభమవుతుంది. రామరాజ్యం బ్రహ్మా యొక్క పగలు, రావణరాజ్యం బ్రహ్మా యొక్క రాత్రి. మరి తండ్రి ఎప్పుడు రావాలి? ఎప్పుడైతే బ్రహ్మా యొక్క రాత్రి పూర్తవుతుందో అప్పుడే వస్తారు కదా. మరియు ఈ బ్రహ్మా తనువులోకే వస్తారు, అప్పుడే బ్రహ్మా నుండి బ్రాహ్మణులు జన్మిస్తారు. ఈ బ్రాహ్మణులకు రాజయోగాన్ని నేర్పిస్తారు. తండ్రి అంటారు, ఆకారీ లేక సాకారీ లేక నిరాకారీ చిత్రాలేవైతే ఉన్నాయో వాటిని మీరు స్మృతి చేయకూడదు. మీకు లక్ష్యము ఇవ్వడం జరుగుతుంది, మనుష్యులైతే చిత్రాలను చూసి తలచుకుంటూ ఉంటారు. బాబా అంటారు, ఇక చిత్రాలను చూడడం ఆపివేయండి. అదంతా భక్తి మార్గము. ఇప్పుడు ఇక ఆత్మలైన మీరు తిరిగి నా వద్దకు రావాలి. పాపాల భారము శిరస్సుపై ఎంతగానో ఉంది. గర్భజైలులో ప్రతి జన్మ యొక్క పాపాలు అంతమైపోతాయని కాదు. కొన్ని అంతమవుతాయి, కొన్ని మిగిలిపోతాయి. ఇప్పుడు నేను మార్గదర్శకునిగా అయి వచ్చాను. ఈ సమయంలో ఆత్మలందరూ మాయ మతముపై నడుస్తున్నారు. పరమాత్మ సర్వవ్యాపి అని అనడము, ఇది మాయ మతము. అప్పుడప్పుడు సర్వవ్యాపి అని అంటారు, అప్పుడప్పుడు 24 అవతారాలు తీసుకుంటారు అని అంటారు. తండ్రి అంటారు, నేను ఎక్కడ సర్వవ్యాపిని. నేను పతితపావనుడిని, స్వర్గ రచయితను. నరకాన్ని స్వర్గముగా తయారుచేయడమే నా వృత్తి. గాంధీ - రామరాజ్యం కావాలి అని కోరుకునేవారు. ఇప్పుడు -

సర్వశక్తివంతమైన రాజ్యం ఉండాలని, ఒకే ధర్మం ఉండాలని అంటూ ఉంటారు. స్వర్గములో ఒకే ధర్మము, ఒకే రాజ్యము ఉంటాయి. అక్కడ విభజనలేవీ ఉండేవి కావు. తండ్రి అంటారు, నేను విశ్వానికి అధిపతిగా అవ్వను. మిమ్మల్ని అలా తయారుచేస్తాను. ఆ తర్వాత రావణుడు వచ్చి మీ నుండి రాజ్యాన్ని లాక్కుంటాడు. ఇప్పుడు అందరూ తమోప్రధానముగా, రాతిబుద్ధి కలవారిగా ఉన్నారు. సత్యయుగములో పారసబుద్ధి కలవారిగా ఉంటారు. ఈ విషయాలను తండ్రి అర్థం చేయిస్తారు, సారథి కూర్చొని ఉన్నారు. వారి ఆత్మ మాట్లాడేటప్పుడు వీరి ఆత్మ కూడా వింటుంది. వారు అంటారు, పిల్లలూ - ఏ చిత్రాన్ని చూడకండి. నన్నొక్కరినే స్మృతి చేయండి, బుద్ధియోగాన్ని పైన ప్రేలాడదీయండి. ఎక్కడికైతే వెళ్ళాలో వారినే స్మృతి చేయాలి. ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ ఉండకూడదు. వారే సత్యమైన చక్రవర్తి, సత్యాన్ని వినిపించేవారు. మీరు ఏ చిత్రాన్ని స్మరించకూడదు. ఈ శివుని చిత్రమేదైతే ఉందో, దీనిపై కూడా మీరు ధ్యానము చేయకూడదు. ఎందుకంటే నిజానికి శివుడు ఇలా ఉండరు. ఏ విధముగా ఆత్మలైన మనము ఉన్నామో అలాగే ఆ పరమ ఆత్మ ఉన్నారు. ఏ విధముగా ఆత్మ భృకుటి మధ్యలో ఉంటుందో, అలాగే తండ్రి కూడా అంటారు - ఆ ఆత్మ పక్కనే కొద్ది స్థానము తీసుకుని కూర్చుంటాను. సారథిగా అయి కూర్చొని వీరికి జ్ఞానాన్ని ఇస్తాను. వీరి ఆత్మలో జ్ఞానం ఉండేది కాదు, వీరు పతితంగా ఉండేవారు. ఏ విధముగా సారథి అయిన ఈ ఆత్మ శరీరము ద్వారా మాట్లాడుతారో, అలా నేను కూడా ఈ ఇంద్రియాల ద్వారా మాట్లాడుతాను. లేదంటే ఎలా అర్థం చేయించను. బ్రాహ్మణులను రచించేందుకు బ్రహ్మ తప్పకుండా కావాలి. ఆ బ్రహ్మయే తిరిగి నారాయణునిగా అవుతారు. ఇప్పుడు మీరు బ్రహ్మ సంతానముగా ఉన్నారు. తర్వాత సూర్యవంశీయులుగా శ్రీ నారాయణుని వంశములోకి వస్తారు. ఈ శాస్త్రాలు మొదలైనవన్నీ భక్తి మార్గానికి చెందినవని పిల్లలకు అర్థం చేయించడం జరిగింది, మళ్ళీ ఇవే తయారవుతాయి. వీటిని చదువుతూ-చదువుతూ తమోప్రధానముగా అవుతారు. సత్యయుగము నుండి త్రేతా వచ్చింది, త్రేతా నుండి ద్వాపరము, కలియుగము వచ్చాయి. పతితులుగా అయ్యారు కావుననే పతిత పావనుడు వచ్చి పావనంగా తయారుచేస్తారు కదా. శాస్త్రాలు ఎవరినీ పావనంగా తయారుచేయలేవు. ఇప్పుడైతే పూర్తిగా దివాలా తీసేసారు. గొడవపడుతూ-కొట్లాడుకుంటూ ఉంటారు. కోతుల కన్నా హీనంగా ఉన్నారు. కోతులలో పంచ వికారాలు చాలా ఎక్కువగా ఉంటాయి. దేహ-అహంకారము కూడా కోతిలో ఉన్నంత ఇంకెవరిలోనూ ఉండదు. కామము, క్రోధము, లోభము, మోహము, అన్ని వికారాలు కోతిలో ఎలా ఉంటాయంటే, ఇక అడగకండి. దాని పిల్ల చనిపోతే దాని ఎముకలను కూడా వదలదు. ఈ రోజుల్లో మనుష్యులు కూడా అలాగే ఉన్నారు. బిడ్డ చనిపోతే 6-8 నెలల వరకు ఏడుస్తూనే ఉంటారు. సత్యయుగములో అకాల మృత్యువులు ఉండవు. అక్కడ ఎవరూ ఏడవరు-రోదించరు. అక్కడ అసురులెవరూ ఉండరు. తండ్రి ఈ సమయంలో పిల్లలతో మాట్లాడుతున్నారు. ఇళ్ళు-వాకిళ్ళను కూడా సంభాళించండి, కానీ వాటిలో ఉంటూ కూడా సన్యాసులు చేయలేకపోయినటువంటి అద్భుతాన్ని చేసి చూపించాలి. ఈ సతోప్రధాన సన్యాసాన్ని పరమాత్మయే నేర్పిస్తారు. వారు అంటారు, ఈ పాత ప్రపంచము ఇప్పుడు అంతమవ్వనున్నది, అందుకే దీని నుండి మమకారాన్ని తొలగించండి. అందరూ తిరిగి రావాల్సి ఉంటుంది. దేహ సహితంగా పాత వస్తువులేవైతే ఉన్నాయో వాటినన్నింటినీ మర్చిపోండి. ఈ పంచ వికారాలను నాకు ఇచ్చేయండి. ఒకవేళ అపవిత్రముగా అయినట్లయితే పవిత్ర ప్రపంచములోకి రాలేరు. తండ్రితో ఈ అంతిమ జన్మ కొరకు ప్రతిజ్ఞ చేయండి. ఇక ఆ తర్వాత పవిత్రత స్థిరంగా నిలిచిపోతుంది, 63 జన్మలు మీరు వికారాలలో మునకలు వేస్తూ పూర్తిగా అశుద్ధముగా అయిపోయారు. మీ ధర్మాన్ని, కర్మను మర్చిపోయారు. హిందూ ధర్మం అని అంటూ ఉంటారు. తండ్రి అంటారు, మీరు బుద్ధిహీనులుగా అయిపోయారు, భారత్ స్వర్గముగా ఉండేదని, మీరే దేవతలుగా ఉండేవారని ఎందుకు అర్థం చేసుకోవడం లేదు. నేను మీకు రాజయోగాన్ని నేర్పించాను. కానీ మీరేమో శ్రీకృష్ణుడు అందరి తండ్రి అని, స్వర్గ రచయిత అని అంటారు. తండ్రి అయితే నిరాకారుడు, వారు ఆత్మలందరికీ తండ్రి. కానీ వారిని సర్వవ్యాపి అని అంటారు. మీరు మీ తండ్రిని నిందిస్తారు. శివశంకరులను కలిపేసారు, ఎంత గ్లాని చేసారు. శివుడు పరమాత్మ. నేను దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేయడానికే వస్తాను అని అంటారు. తర్వాత విష్ణువు యొక్క రెండు రూపాలైన లక్ష్మీ-నారాయణులు రాజ్యం చేస్తారు. సత్య ఖండాన్ని స్థాపన చేసేవారు ఒక్క సద్గురువే. వారు ఈ రథములో సారథిగా ఉన్నారు. వీరిని నందీగణము అని కూడా అంటారు, భగీరథుడు అని కూడా అంటారు. అర్జునులైన మీతో తండ్రి అంటారు - నేను యుద్ధ మైదానములో మీ చేత మాయపై విజయాన్ని ప్రాప్తింపజేసేందుకు ఈ రథములోకి వచ్చాను. సత్యయుగములో రావణుడూ ఉండడు, అతడిని కాల్చరు కూడా. ఇప్పుడైతే రావణుడిని కాలుస్తూనే ఉంటారు. అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ చిత్రాన్ని స్మరించకూడదు. విచిత్రుడైన తండ్రిని బుద్ధి ద్వారా స్మృతి చేయాలి. బుద్ధియోగాన్ని పైన వ్రేలాడదీయాలి.

2. తిరిగి ఇంటికి వెళ్ళాలి, అందుకే దేహ సహితంగా అన్ని పాత వస్తువుల నుండి మమకారాన్ని తొలగించివేయాలి. సంపూర్ణ పావనులుగా అవ్వాలి.

వరదానము:- తండ్రికి రైట్ హ్యాండ్ గా అయ్యి ప్రతి కార్యములో సదా ఎవర్రెడీగా ఉండే మాస్టర్ భాగ్యవిధాత భవ

ఏ పిల్లలైతే రైట్ హ్యాండ్ గా అయి తండ్రి యొక్క ప్రతి కార్యములోనూ సదా సహయోగులుగా, సదా ఎవర్రెడీగా ఉంటారో, ఆజ్ఞాకారులుగా అయి సదా హాజీ బాబా, మేము సిద్ధముగా ఉన్నాము అని అంటారో, తండ్రి కూడా అటువంటి సహయోగీ పిల్లలను సదా ప్రియమైన పిల్లలూ, సుపుత్రులు, విశ్వానికి అలంకారమైన పిల్లలూ అని అంటూ వరదాత మరియు భాగ్యవిధాత అనే వరదానాలను ఇస్తారు. ఇటువంటి పిల్లలు ప్రవృత్తిలో ఉంటూ కూడా ప్రవృత్తి యొక్క వృత్తి నుండి అతీతముగా ఉంటారు, వ్యవహారములో ఉంటూ సదా అలౌకిక వ్యవహారపు ధ్యానమును ఉంచుతారు.

స్లోగన్:- ప్రతి మాట మరియు కర్మలో సత్యత, స్వచ్ఛత ఉన్నట్లయితే ప్రభువుకు ప్రియమైన రత్నాలుగా అవుతారు.